# పత్రికాప్రకటన

## స్మార్ట్‌సిటీ మూడవవిడత మాస్టర్ ప్లాన్‌ను అధ్యయనం ద్వారా రూపొందించాలి

-కమిషనర్ హరినారాయణన్

- స్మార్ట్ సిటీ మాస్టర్‌ప్లాన్ సమర్ధవంతంగా, సౌకర్యవంతంగా ఏర్పాటు
- కేంద్ర ప్రభుత్వం స్మార్ట్‌సిటీస్‌మిషన్ విశాఖ ప్రాంతం అభివృద్ధిపై అధ్యయనం
- ఐదు ప్రాజెక్టుల అమలుకు కార్యాచరణ
- అప్‌గ్రెడేషన్ ఆఫ్ బి.ఆర్.టి.యస్ పై అధ్యయనం
- ఆర్‌ఈటి.సి కాంప్లెక్స్ రీడెవలప్‌మెంట్, సాధ్యాసాధ్యాలు
- విద్యుత్‌తో నిర్వహించే రవాణా స్మార్ట్ స్ట్రీట్స్ రూపొందించడం, నిర్వహణ

విశాఖపట్నం, జూలై 13 :- స్మార్ట్ సిటీ మూడవ విడత మాస్టర్ ప్లాన్‌ను అధ్యయనం ద్వారా సమర్ధవంతంగా, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా రూపొందించాలని జివియంసి కమిషనర్ మరియు గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజిమగ్ డైరక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. స్థానిక మేఘాలయ హొటల్‌లో గురువారంయాక్షన్‌ప్లాన్ అధ్యయనం, అమలుపై కె.పి.యం.జి మరియు అయికాం ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన వర్క్‌షాపునకు ఆయన ముఖ్యఅతిధిగ హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్మార్ట్ సిటీస్ మాస్టర్‌ప్లాన్ ఒకటవ, రెండవ దశ అధ్యయనం పూర్తయిందని, మూడవ దశలో ఐదు ప్రాజెక్టులపై మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి అధ్యయనం కోసం వర్క్‌షాపుఏర్పాటు చేసినట్లు వివరించారు.

కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీస్ మిషన్ విశాఖ ప్రాంత అభివృద్ధికి యు.ఎస్.టి.డి.ఏ అధ్యయనం చేసి మాస్టర్‌ప్లాన్ రూపొందించడానికి కె.పి.యం.జి మరియు అయికాం సంస్థలు చర్యలు తీసుకొంటున్నట్లు వెల్లడించారు. మూడవ విడతలో ఐదు ప్రాజెక్టులను అధ్యయనం చేసి సమగ్ర కార్యాచరణ ద్వారా మాస్టర్‌ప్లాన్ నిర్వహణకు దోహదపడుతున్నట్లు వివరించారు. అప్‌గ్రెడేషన్ ఆఫ్ బి.ఆర్.టి.యస్. పై , ఆర్.టి.సి కాంప్లెక్స్ రీ డెవలప్‌మెంట్, విద్యుత్ తో నిర్వహించే రవాణా వ్యవస్థ, ఎనర్జీ పథకాలు నిర్వహణకు సంబంధిత అధికారుల సలహాలు, సూచనల కోసం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

అయికాం ప్రతినిధి ర్యాన్ బ్మా (Ryna Bouma ) చేపట్టనున్న స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తు అభిప్రాయాలను సేకరించారు. త్వరలో సమగ్ర స్మార్ట్ సిటీ ప్రాజెక్టు మాస్టర్‌ప్లాన్ రూపొందించి అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

వర్క్ షాపులో బి.ఆర్.టి.యస్ పై డి.సి.పి మహేంద్ర పాత్రుడు, ఏసిపి కింజరాపు ప్రభాకర్, ఏ.పి.యస్.ఆర్.టి.సి ఇ.డి రామక్రిష్ణ, రీజనల్ మేనేజర్ సుధీష్‌కుమార్, మున్సిపల్ పరిపాలన ప్రాంతీయ ఉపసంచాలకులు కె.రమేష్ తదితరులు పలు సూచనలు చేశారు.

పేజి . . .2

జివియంసి యస్.ఇ వెంకటేశ్వరరావు, వినయ్‌కుమార్, ఇ.ఇ రాజాబాబులు, బి.ఆర్.టి.యస్ ప్రయాణీకులకు సౌకర్యాలు, చేయవలసిన మార్పుల గురించి వివరించారు.

నగరంలోని పలు ప్రాంతాలలో ట్రాఫిక్ నియంత్రణ కోసం రూపొందించవలసిన చర్యల గురించి, అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ భోగాపురం, నగర ఎయిర్ పోర్ట్‌కు రవాణా సౌకర్యం గురించి కేంద్ర ప్రభుత్వం అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ పోల శిను ప్రజల రక్షణ, భద్రత, పాదచారులకు అందుబాటులో ఉండేలా చూడాలని కమిషనర్ హరినారాయణన్ కోరారు.

స్మార్ట్ స్ట్రీట్స్, ఎలక్ట్రిఫికేషన్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ పై పలువురు పలుసూచనలు చేశారు.

అయికాం ప్రతినిధి ర్యాన్ బౌమా మాట్లాడుతూ అమదరి సూచనలు, సలహాలతోబాటు క్షేత్ర పర్యటన జరిపి అందరికి అందుబాటులో, సౌకర్యవంతమైన ప్రాజెక్టులను మాస్టర్‌ప్లాన్‌లో రూపొందించనున్నట్లు వివరించారు.

వర్క్‌షాపులో వి.సి వుడా పి.బసంత్‌కుమార్, జివియంసి చీఫ్ ఇంజనీర్ ఎన్.దుర్గాప్రసాద్, సిసిపి విద్యుల్లత, యస్.ఇ వెంకటేశ్వరరావు, మున్సిపల్ పరిపాలన ప్రాంతీయ సంచాలకులు కె.రమేష్, ఎయిర్‌పోర్ట్, ఆర్.టి.సి, టూరిజం, ట్రాఫీక్ పోలీసు అధికారులతో బాటు అయికాం, కె.పి.యం.జి ప్రతినిధులు రాథోడ్, బెనర్జీ, అభిషేక్ సింఘ్వీ తదితరులు పాల్గొన్నారు.

**పౌరసంబంధాల అధికారి**
**జివియంసి**

## పత్రికాప్రకటన-2

## యం.వి.పి సెక్టర్-1 రహదారి విస్తరణ వేగవంతం చేయండి

-కమిషనర్ హరినారాయణన్

- సత్వరం పనులు ప్రారంభించండి
- నిర్ణీత సమయంలో విస్తరణ పనులు పూర్తి చేయండి

విశాఖపట్నం, జూలై 13 :- యం.వి.పి సెక్టర్-1 లో జాతీయరహదారి కి అనుకొని ఉన్న రహదారి విస్తరణను వేగవంతం చేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. క్షేత్రపర్యటనలో భాగంగా గురువారం ఆయన యం.వి.పి కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణం పనులను పరిశీలించారు. సత్వరం పనులు ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని యస్.ఇ వినయ్‌కుమార్‌ను ఆదేశించారు. అదేవిధంగా కల్వర్ట్‌ను నిర్మించి వాహనాలు కు రవాణా సౌకర్యం కల్పించాలని సూచించారు.

తొలుత విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామక్రిష్ణబాబు, అయికాం ప్రతినిధులు, వుడా చీఫ్ ఇంజనీర్ డా.వి.చంద్రయ్య, యస్.ఇ వినయ్‌కుమార్‌లతో ఏ.యస్.రాజా గ్రౌండ్స్‌ను, గెడ్డను పరిశీలించారు. మైదానాన్ని క్రీడలకు దోహదపడేలా డి.పిఆర్ రూపొందించాలని, స్విమ్మింగ్‌పూల్ తదితర సౌకర్యాలుండేలా చూడాలని శాసనసభ్యులు వి.రామక్రిష్ణబాబు పేర్కొన్నారు. సైట్‌ప్లాన్‌ను రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఏసిపి వెంకటేశ్వరరావు, డి.ఇలు శ్రీనివాస్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

**పౌరసంబంధాల అధికారి**

**జివియంసి**